ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
చిత్తూరు జిల్లా వార్తలు
ఆదివారం 2 జూన్ 2024



**ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక**

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

| | |
|---|---|
| తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట | : 99854 38368 |
| చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు | : 99854 10940 |
| పలమనేరు, కుప్పం, పుంగనూరు | : 97036 18724 |
| మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి | : 99854 22298 |
| శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు | : 99890 59755 |

# కూటమిలో ధీమా!

**● ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో ఫుల్ జోష్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ**









చిత్తూరు, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో ఎన్డీఏ కూటమి పార్టీల్లో విజయం పట్ల ధీమా పెరిగింది. పేరు ప్రతిష్టలు, విశ్వసనీయత కలిగిన పలు సర్వే సంస్థలు రాష్ట్రంతో పాటు జిల్లాలో కూడా టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికే మెజారిటీ స్థానాలు దక్కుతాయని ప్రకటించడంతో ఆయా పార్టీల శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీ శిబిరంలో నైరాశ్యం అలముకుంది. గత నెల 13న జరిగిన ఎన్నికల్లో ఎన్నడూలేని విధంగా జిల్లాలో అత్యధికంగా 87.09శాతం పోలింగ్ నమోదైన విషయం తెలిసిందే.

**● నియోజకవర్గాల్లో పరిస్థితులు..**

వాస్తవం చెప్పాలంటే పుంగనూరు మినహా మిగిలిన అసెంబ్లీ స్థానాల విజయంపై టీడీపీ నాయకులు ధీమాతో ఉన్నారు. పుంగనూరులో మళ్లీ పెద్దిరెడ్డి విజయం సాధిస్తున్నారని, కానీ మెజార్టీ బాగా తగ్గుతుందంటున్నారు. కుప్పంలో ఈసారి చంద్రబాబుకు గత ఎన్నికల మెజార్టీ కంటే పెరిగే అవకాశముందని విశ్లేషకుల అంచనా. వైసీపీకి అనుకూలమనే ముద్ర ఉన్న ఆరా మస్తాన్ చేసిన సర్వేలో కూడా చంద్రబాబుకు భారీ మెజార్టీ వస్తుందని చెప్పడం టీడీపీ శ్రేణుల్లో జోష్ నింపింది. పలమనేరులో అమరనాథ రెడ్డి గెలుస్తారని దాదాపు సర్వేలన్నీ చెప్తున్నాయి. నగరిలో రోజాపై సొంత పార్టీలోనూ తీవ్ర వ్యతిరేకత ఉండడంతో అక్కడ టీడీపీ మంచి విజయం సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. అందుకు అనుగుణంగానే అన్ని సంస్థలూ నగరిలో టీడీపీకే ఓటు వేశాయి. రాష్ట్రంలో వైసీపీ మళ్లీ అధికారం చేపడుతుందని చెప్పిన ఆరా సర్వే కూడా నగరిలో రోజాకు ఓటమి తప్పదంటోంది. చిత్తూరులో కూడా టీడీపీదే విజయమని ఎగ్జిట్ పోల్స్ చెప్తున్నాయి. పూతలపట్టు, జీడీనెల్లూరు నియోజకవర్గాలు ఏర్పడినప్పటి నుంచీ అక్కడ టీడీపీ గెలవకపోవడంతో ఈసారి ఎలాగైనా ఆ ప్రాంతాల్లో టీడీపీ జెండా ఎగరేయాలని పార్టీ శ్రేణులు కసిగా పనిచేశాయి. ఎగ్జిట్ పోల్స్‌లో వైసీపీ గెలుస్తుందని చెప్తున్నప్పటికీ టీడీపీ శ్రేణులు కూడా గెలుపుపై ధీమాగా ఉన్నాయి. చిత్తూరు ఎంపీ స్థానంలోనూ కూటమి గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ చెప్తున్నాయి. ఈ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో అత్యధిక స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలుస్తున్నారన్న అంచనాల నేపథ్యంలో ఇక్కడ దగ్గుమళ్ల గెలుపు సులువనే విషయం అర్థమవుతోంది.

**● నాలుగు కూటమికి.. మూడు వైసీపీకి..**

దాదాపు అన్ని సంస్థలూ జిల్లాలోని అసెంబ్లీ స్థానాల విషయంలో ఒకే తరహా ఫలితాలను విడుదల చేశాయి. కుప్పం, పలమనేరు, నగరి, చిత్తూరు స్థానాల్లో టీడీపీ గెలుస్తుందని.. పుంగనూరు, పూతలపట్టు, జీడీనెల్లూరులో వైసీపీ విజయం సాధిస్తుందని చాణక్య స్ట్రాటజీస్, చాణక్య ఎక్స్, పల్స్ టుడే, సర్వే ఫ్యాక్టరీ సంస్థలు చెప్పాయి. పయనీర్ పోల్ స్ట్రాటజీ పూతలపట్టు కూడా టీడీపీకే అంటోంది. సర్వే ఫ్యాక్టరీ అయితే జీడీనెల్లూరు టఫ్ అంటోంది. మొత్తంగా జిల్లాలో సింహభాగం స్థానాలు కూటమి దక్కించుకుంటుందని సర్వేలు చెప్తున్నాయి. ప్రముఖ సంస్థ ఆరా సర్వే మాత్రం రాష్ట్రంలో వైసీపీ తిరిగి అధికారంలోకి రానుందని చెప్తోంది. నిజానికి ఎగ్జిట్ పోల్స్ సర్వే ఫలితాల కోసం జిల్లావ్యాప్తంగా ఇటు రాజకీయ పక్షాలు, అటు ప్రజానీకం కూడా ఉత్కంఠగా వేచి చూశాయి. మెజారిటీ సంస్థల ఫలితాలు కూటమికి అనుకూలంగా వెలువడడంతో కూటమి పార్టీల నేతల్లో సంబరం నెలకొంది. ఎక్కడ చూసినా దీనిపైనే చర్చ నడిచింది. 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపులో ఫలితాలు లాంఛనప్రాయమేనన్న ధీమా కూటమి పార్టీల శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. పేరున్న సంస్థలన్నీ వైసీపీ ఓటమిని నిర్ధారించగా ఆ పార్టీ శ్రేణులు డీలా పడిపోయాయి. నాయకులు పైకి బింకంగా కనిపిస్తున్నా అంతర్గతంగా గెలుపుపై అనుమానాలు పెరిగిపోయే పరిస్థితులను ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు సృష్టించాయి.

**తిరుపతి జిల్లాలోనూ కూటమికే మెజారిటీ స్థానాలు**

తిరుపతి జిల్లాలో కూడా టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికే మెజారిటీ స్థానాలు దక్కుతాయని సర్వే సంస్థలు ప్రకటించాయి. పయనీర్ సంస్థ తిరుపతి ఎంపీతోపాటు ఐదు అసెంబ్లీ స్థానాలు కూటమి ఖాతాలో వేసింది. గూడూరు, వెంకటగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి సీట్లు కూటమికి దక్కుతాయని, సూళ్లూరుపేట, సత్యవేడు మాత్రం వైసీపీకి దక్కుతాయని ఆ సంస్థ ఫలితాలు చెబుతున్నాయి. పల్స్ టుడే సర్వే గూడూరు, వెంకటగిరి, శ్రీకాళహస్తి, తిరుపతి స్థానాలు కూటమి ఖాతాలో, సూళ్లూరుపేట, చంద్రగిరి, సత్యవేడు స్థానాలు వైసీపీ ఖాతాలో వేసింది. చాణక్య స్ట్రాటజీస్ సంస్థ తిరుపతి ఎంపీ సీటు వైసీపీకి దక్కుతుందని చెబుతోంది. శ్రీకాళహస్తి, గూడూరు, వెంకటగిరి కూటమికి, చంద్రగిరి, సూళ్లూరుపేట వైసీపీకి దక్కుతాయని, తిరుపతి, సత్యవేడుల్లో గట్టి పోటీ ఉంటుందని వెల్లడించింది. చాణక్య ఎక్స్ అనే సంస్థ తిరుపతి ఎంపీ సీటు వైసీపీ వైపు మొగ్గు ఉందని వెల్లడిస్తోంది. శ్రీకాళహస్తి, తిరుపతి స్థానాలు టీడీపీకి, సూళ్లూరుపేట, సత్యవేడు స్థానాలు వైసీపీకి దక్కుతాయని చెబుతోంది. గూడూరులో టీడీపీ వైపు మొగ్గు కనిపిస్తుండగా వెంకటగిరి, చంద్రగిరిల్లో వైసీపీ వైపు మొగ్గు కనిపిస్తోందని ఈ సంస్థ ఫలితాలు చెబుతున్నాయి.

# ఖరీఫ్‌కు సన్నద్ధం

● సాధారణ విస్తీర్ణం 2.27 లక్షల ఎకరాలు
● వేరుశనగ 1.28 లక్షల ఎకరాలు
● ఆర్బీకేల్లో కస్టమైరింగ్ సెంటర్ల ఏర్పాటు

చిత్తూరు (సెంట్రల్), జూన్ 1 : ఖరీఫ్ సీజన్ శనివారం నుంచి మొదలు కావడంతో రైతులు సాగుకు సిద్ధమయ్యారు. మే మొదటి రెండు వారాల్లో ఎండలు తీవ్రతరం దాల్చినా అడపాదడపా కురుస్తున్న వర్షాలు సాగుపై ఆశలు నింపాయి. జూన్ రెండో వారం నుంచి అదును ఉండటంతో వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికే సబ్సిడీ వేరుశనగ విత్తనాలు అందజేశారు. వర్షాధారం కాకుండా చెరువులు, బావుల కింద సాగు చేసుకునే రైతులు ఇప్పటికే విత్తనాలు వేస్తున్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 2.22 లక్షల మంది రైతులు సుమారు 2.27 లక్షల ఎకరాల సాధారణ విస్తీర్ణంలో 23 రకాల పంటలను సాగు చేస్తారు. ఇందులో వేరుశనగ ప్రధానమైంది. తూర్పు మండలాల్లో వరి, చెరకు పంటలకు ప్రాధాన్యత ఇస్తారు. పలమనేరు, బైరెడ్డిపల్లి, వి.కోట, కుప్పం ప్రాంత రైతులు ఉద్యాన, పూలు, పట్టు తదితర రకాల సాగుపై మొగ్గు చూపుతున్నారు.

**23 రకాల పంటల సాగు**

ఖరీఫ్‌లో ప్రధాన పంటగా చెప్పుకునే వేరుశనగ 1.28 లక్షల ఎకరాలు కాగా, వరి 22 వేలు, చెరకు 24,500, పశుగ్రాసం 16 వేలు, రాగి 9395, కందులు 9,800, ఉలవలు 8,425, అనుములు 2,100, ఆముదం, మొక్కజొన్న 1,100, బాజ్రా 1,292, కొర్రలు 107, సామలు 525, పెసర 530ఎకరాలతోపాటు పత్తి, పొద్దుతిరుగుడు పంటలు సాగు చేయనున్నారు.



చిత్తూరు రూరల్‌లో వేరుశనగ విత్తుతున్న రైతులు

**ఎరువులు, విత్తనాలు సిద్ధం**

జిల్లాలోని 502 రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందజేస్తున్నారు. పంటల సాగుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తున్నారు. 32,836 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉంచారు. 244 ఆర్బీకేల్లో కస్టమైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, రైతులకు అవసరమైన పరికరాలు అద్దెకు ఇవ్వనున్నారు.

**విత్తనాల పంపిణీ**

రైతులకు 38,655 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలతోపాటు 1,548 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలు సబ్సిడీపై అందిస్తున్నారు. రాగి, కందులు, పెసర, ఉలవలు తదితర విత్తనాలను అందుబాటులో ఉంచారు. 6,860 మట్టి నమూనాలు సేకరించారు.

# టీడీపీ కార్యకర్తపై వైసీపీ శ్రేణుల దాడి

● తాగునీటి బకాయి అడిగినందుకు దౌర్జన్యం

● అడ్డుకునే ప్రయత్నం చేసిన మరొకరిపైనా దాడి



గాయపడ్డ జయశంకర్ నుంచి స్టేట్‌మెంట్ తీసుకుంటున్న పోలీసులు (ఇన్‌సెట్‌లో) చికిత్స పొందుతున్న రెడ్డి

కుప్పం, జూన్ 1: కుప్పంలో వైసీపీ ఆగడాలు మితిమీరుతున్నాయి. కౌంటింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ అధికార పార్టీ నేతలు పెట్రేగి టీడీపీ కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలకు దిగుతున్నారు. కుప్పం మండలం ఎన్.కొత్తపల్లెలో ఇంటికి ట్యాంకర్ ద్వారా సరఫరా చేసిన తాగునీటి బిల్లు బకాయి అడిగినందుకు అదే గ్రామానికి చెందిన బాలకృష్ణ అనే టీడీపీ కార్యకర్తపై దాడిచేసి గాయపరిచారు. అడ్డువచ్చిన రెడ్డి అనే మరో కార్యకర్తపైనా దాడికి తెగబడి రక్తం కారేలా కొట్టారు. బాధితుల కథనం మేరకు.. కుప్పం మండలం ఎన్.కొత్తపల్లె గ్రామ నివాసి జయశంకర్ వ్యవసాయంతోపాటు సొంతంగా ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామవాసి అయిన వైసీపీ కార్యకర్త బాలకృష్ణకు ఆయన సుమారు వారం రోజుల క్రితం ట్యాంకర్ ద్వారా తాగునీటిని, భవన నిర్మాణానికి అవసరమయ్యే కడగాళ్ల రాళ్లను అప్పుగా సరఫరా చేశాడు. దీనికి సంబంధించి రూ.7 వేలు బాలకృష్ణ బాకీపడ్డాడు. గతనెల 31వ తేదీన జయశంకర్ బకాయి నగదు చెల్లించాల్సిందిగా కోరాడు. నగదు ఇవ్వకపోగా జయశంకర్‌ను బాలకృష్ణ దుర్భాషలాడాడు. ఈ విషయాన్ని జయశంకర్ గ్రామపెద్ద కృష్ణప్ప దృష్టికి తీసుకెళ్లాడు. తాను మాట్లాడతానని చెప్పడంతో జయశంకర్ నిమ్మకంపల్లె వద్ద ఉండే పొలం వద్దకు వెళ్లిపోయాడు. అదే రోజు మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో బాలకృష్ణ తన సోదరులతో కలిసి పొలం వద్దకు వచ్చారు. జయశంకర్‌ను దుర్భాషలాడారు. 'మా ఇంటికి వచ్చి డబ్బులు అడగడానికి నీకు ఎంత ధైర్యం' అంటూ ముఖంమీద పిడిగుద్దులు కురిపించారు. దుడ్డు కర్రలతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. అనంతరం మోటారు సైకిల్‌పై ఎన్.కొత్తపల్లెకు తీసుకొచ్చారు. అక్కడ మరోసారి దాడిచేసి, తీవ్రంగా గాయపరిచారు. అడ్డుకోబోయిన మరో టీడీపీ కార్యకర్త రెడ్డెప్పపై దాడిచేశారు. ప్రస్తుతం బాధితులు జయశంకర్, రెడ్డిలు కుప్పం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ఠ భద్రత

● ఎస్పీ మణికంఠ చందోలు



చిత్తూరు, జూన్ 1: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ఠమైన భద్రత కల్పించాలని చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు అన్నారు. శనివారం ఎస్పీ పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రౌడీ షీటర్ల దినసరి కార్యకలాపాలపై దృష్టి సారించాలన్నారు. క్రిమినల్ కార్యకలాపాలను నిరోధించి సాధ్యమైనంత వరకు సాధారణ జీవితం గడిపే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కౌంటింగ్ అనంతరం సమస్యాత్మక ప్రాంతాల వివరాలను సేకరించి, ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఏఎస్పీ ఆరీఫుల్లా, ట్రైనీ డీఎస్పీ పావన్‌కుమార్, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

**చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ప్రత్యేకాధికారి నియామకం**

చిత్తూరు, జూన్1: చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో లా అండ్ ఆర్డర్ పర్యవేక్షణ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ కేవీ మోహన్ రావును నియమించింది.కౌంటింగ్ రోజున అల్లర్లు,ఘర్షణలు జరుగుతాయన్న అనుమానంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకాధికారులను నియమించింది.ఈ క్రమంలోనే పోలీసు శాఖలో ఐజీ కేడర్‌కు చెందిన మోహన్‌ను రెండు జిల్లాలకు లా అండ్ ఆర్డర్ పర్యవేక్షకులుగా నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

**జిల్లాలో వర్షం**

**చిత్తూరు** : జిల్లాలో శనివారం పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. చిత్తూరు, గుడిపాల, వెదురుకుప్పం, కుప్పం, కల్లూరు మండలాల్లో సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. పిడుగుపాటుకు ఆవులు, మేకలు మృతిచెందాయి. మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో ఉక్కపోతకు జనం అల్లాడిపోయారు.



# పింఛన్ కోసం పండుటాకుల పాట్లు

● మండుటెండలో బ్యాంకుల వద్ద పడిగాపులు



పెన్షన్ కోసం ఇంటివద్దే ఎదురు చూస్తున్న జయమ్మ



నడవలేని స్థితిలో బ్యాంకుకు వచ్చిన మునిలక్ష్మమ్మ

చిత్తూరు, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): పింఛన్ తీసుకునేందుకు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు శనివారం మండుటెండలో పడరాని పాట్లు పడ్డారు. వలంటీర్లతో ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేయొద్దని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ఇవ్వడంతో వైసీపీ ప్రభుత్వం ఆపేసింది. ఏప్రిల్ నెలలో సచివాలయాల వద్ద పంపిణీ చేయగా, మే నెలలో బ్యాంకుల్లో జమ చేసింది. ఏప్రిల్‌లో ఒకరు, మేలో మరొకరు పింఛన్ కోసం వెళుతూ మృతి చెందిన విషయం తెలిసిందే.తాజాగా జూన్ పింఛన్ కూడా ప్రభుత్వం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకే జమ చేసింది. దీంతో పింఛనుదారులు శనివారం మండెటెండలో బ్యాంకుల వద్ద పడిగాపులు కాసి, పింఛన్ సొమ్ము తీసుకోవాల్సి ఉంది. జిల్లాలో సగం మందికి పింఛన్ సొమ్ము బ్యాంకు ఖాతాలకు జమ కాలేదు. దీంతో వృద్ధులు ఎండలో బ్యాంకులకు వచ్చి వెనక్కి వెళ్లిపోయారు.

**బ్యాంకుకు వెళ్లలేక..డబ్బు తెచ్చుకోలేక**

**పలమనేరు** : పలమనేరు సమీపంలోని ఇందిరానగర్‌కు చెందిన జయమ్మ(85)కు రెండు నెలలుగా అధికారులు బ్యాంకు ఖాతాలో పింఛన్ జమచేశారు. వయోభారంతో ఆమె 5 కిలోమీటర్ల దూరంలోని పలమనేరు బ్యాంకు వద్దకు వెళ్లలేని పరిస్థితిలో ఉంది. డబ్బులు అందక మందుల కోసం ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. సచివాలయ సిబ్బంది పలువురికి ఇళ్లవద్దనే పెన్షన్లు అందజేశారు. తనకూ ఇవ్వాలని కోరినా వారు పట్టించుకోలేదు. ఈ విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకెళితే ఆమె పేరు జాబితాలో లేదని సమాధానం చెప్పారు.

**పింఛన్ డబ్బు కోసం నరకయాతన**

**చౌడేపల్లె** : చౌడేపల్లె బజారు వీధికి చెందిన మునిలక్ష్మమ్మ(90) పింఛన్ డబ్బు ఆమె బ్యాంకు అకౌంట్‌కు జమైంది. నడవలేని స్థితిలో ఉన్న ఆమె ఆ డబ్బు తీసుకునేందుకు నానా అవస్థలు పడాల్సి వచ్చింది. పక్కంటికి చెందిన మరో పెద్దాయనను తోడు తీసుకుని పట్టణంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంకుకు వెళాల్సి వచ్చింది. అక్కడ క్యూలో నిలుచుకుని డబ్బు తీసుకుని ఇంటికి వచ్చేసరికి ఆమెబాధ వర్ణనాతీతంగా మారింది.

**50 శాతం పింఛన్ల పంపిణీ**

**చిత్తూరు(సెంట్రల్)**: సామాజిక పెన్షన్ పంపిణీలో భాగంగా శనివారం జిల్లాలో 50.18శాతం పింఛన్లు పంపిణీ చేశారు.డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్‌ఫర్ విధానంలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయగా, కొంతమందికి మాత్రం నేరుగా అందించారు. జిల్లా వ్యాప్తంగా 2,72,223 మంది పింఛన్‌దారులు ఉండగా, తొలి రోజున 1,36,607 మందికి పింఛన్లు అందజేశారు. ఐదో తేదీలోపు మిగిలిన 1,35,616 మందికి పంపిణీ చేయనున్నట్లు డీఆర్‌డీఏ అధికారులు తెలిపారు.

# ఈసారి జీతాల చెల్లింపునకు ఓకే

చిత్తూరు కలెక్టరేట్, జూన్ 1: సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) ఉద్యోగులకు, జీపీఎఫ్ (జనరల్ ప్రావిడెంట్ ఫండ్) మినహాయింపులు లేని రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి మేనెల జీతాల చెల్లింపునకు ఖజానాశాఖ ఆమోదం తెలిపింది. ఇతర ఉద్యోగులతోపాటు వారికి ఈనెల జీతాలు పడతాయి. జనరల్ ప్రావిడెంట్ ఫండ్ మినహాయింపు లేని రెగ్యులర్ ఉద్యోగులు తమ మూలవేతనంలో కనీసం ఆరు శాతానికి తగ్గకుండా జీపీఎఫ్‌లో జమచేయని ఉద్యోగులకు మేనెల జీతాలు నిలిపివేయాలని ప్రభుత్వం వారం రోజుల ముందు ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా సీపీఎస్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు పాన్ నంబర్ ఇవ్వకుండా తమ జీతాల నుంచి 10శాతం పే, డీఏ చెల్లించని వారి జీతాలు కూడా నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇట్టివారు జిల్లాలో సుమారు 600 మంది ఉద్యోగులు ఉన్నట్లు అంచనా. మరోవైపు ఎన్నికల విధుల్లో ఉన్న జీపీఎఫ్, సీపీఎస్ ఉద్యోగులందరికీ మేనెల జీతాలు చెల్లించాలని ప్రభుత్వం శనివారం ఆదేశాలు జారీ చేసింది. దాంతో వీరందరికీ జీతాలు అందుతాయి. జూన్ 15లోగా ఈ రెండు కేటగిరిలకు సంబంధించిన ఉద్యోగులు ఖజానా శాఖ అధికారులతో కలిసి పూర్తివివరాలు అందించాల్సి ఉంటుంది.

## అర్ధగిరిలో ఘనంగా హనుమజ్జయంతి


హోమం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

తవణంపల్లె, జూన్ 1: అర్ధగిరి వీరాంజనేయస్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, పంచామృత అభిషేకంతోపాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సహస్రనామ హోమం చేశారు. భక్తులకు దర్శనం కల్పించి, స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మాలధారణ చేసిన భక్తులు ఇరుముడి చెల్లించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని అలంకరించి, మేళతాళాల నడుమ ప్రాకారోత్సవం నిర్వహించారు.సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

**కాణిపాకంలో..**


పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఈవో వెంకటేశు

ఐరాల(కాణిపాకం): జిల్లావ్యాప్తంగా శనివారం హనుమజ్జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. కాణిపాక వరసిద్ధుడి అనుబంధమైన వీరాంజనేయ స్వామి ఆలయంలో ఉదయం మూల విరాట్‌కు అభిషేకం చేశారు. తమలపాకులు, వడమాలలతో స్వామిని అలంకరించారు. స్వామికి ఆలయ ఈవో వెంకటేశు పట్టువస్త్రాలు, పూజా సామగ్రి అందించారు. వేడుకలను తిలకించడానికి భారీ సంఖ్యలో భక్తులు విచ్చేశారు. రాత్రి సీతారామ, లక్ష్మణ సమేత హనుమంతస్వామి ఉత్సవ విగ్రహాలను కాణిపాక వీధులలో ఊరేగించారు. ఏఈవో హరిమాధవరెడ్డి, సూపరింటెండెంట్ కోదండపాణి, ఆలయ ఇన్‌స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీలు నిషేధం

### ధ్రువీకరణ పత్ర స్వీకరణకు విజేతతోపాటు ఇద్దరికే అనుమతి

చిత్తూరు కలెక్టరేట్, జూన్ 1: ఓట్ల లెక్కింపు అనంతరం విజయోత్సవ ర్యాలీలు, ప్రదర్శనలు, ఊరేగింపులు నిర్వహించరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షన్మోహన్ స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా ఈనెల 3 నుంచి 6వ తేదీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపువేళ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వెల్లడించారు.

- ఐదుగురు కలిసి సమావేశాలు నిర్వహించరాదు. బాణసంచా, ఆయుధాలు, మందుగుండు సామగ్రిని బహిరంగంగా ప్రదర్శించరాదు. కౌంటింగ్ జరిగే ఎస్వీసెట్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణానికి సమీపంలో ఆయుధాలు కలిగి ఉండరాదు.
- ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన పూర్తయ్యే వరకు లెక్కింపు కేంద్రం ఆవరణలో ఊరేగింపులు, నినాదాలు, అరుపులు, ఆర్భాటాలు చేయడానికి వీల్లేదు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, లౌడ్ స్పీకర్లు ఉపయోగించడం నిషేధం, బహిరంగ ప్రదేశాల్లో బాణసంచా కాల్చరాదు.
- ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏవైనా సందేహాలు వస్తే అక్కడి అభ్యర్థి లేదా ఏజెంట్లు ఆర్వో దృష్టికి తీసుకెళ్లాలి. హద్దుమీరి అల్లర్లకు పాల్పడే వారిని కేంద్రం నుంచి బయటకు పంపడమే కాకుండా అరెస్టు చేసేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.
- ధ్రువీకరణ పత్రం స్వీకరించేందుకు విజేతతోపాటు ఇద్దరు వ్యక్తులను మాత్రమే అనుమతిస్తారు. లెక్కింపు కేంద్రం లోపలికి జిల్లా ఎన్నికల అధికారి లేదా ఆర్వో జారీచేసిన గుర్తింపు కార్డులు, కారు పాస్‌లు ఉన్న వారిని మాత్రమే అనుమతిస్తారు. కేంద్రంలోకి ఒక్కసారి వచ్చిన తర్వాత ప్రక్రియ పూర్తయ్యేంత వరకు లోపలే ఉండాలి. సెల్‌ఫోన్లు అనుమతించరు.

## పాఠశాల, కళాశాల బస్సులను ఎఫ్‌సీ చేసుకోండి


స్కూల్ బస్సును తనిఖీ చేస్తున్న ఎంవీఐ రాజేశ్వరరావు

చిత్తూరు సిటీ, జూన్ 1 : పాఠశాల, కళాశాల బస్సులను ఎఫ్‌సీ చేసుకోవాలని డీటీసీ నిరంజన్ రెడ్డి సూచించారు. శనివారం డీటీసీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జూన్‌లో విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాల, కళాశాల యాజమాన్యాలు తమ బస్సులను పక్కాగా సిద్ధం చేసుకోవాలని చెప్పారు. జిల్లాలో 840 బస్సులుండగా కేవలం 400 మాత్రమే ఎఫ్‌సీలు చేసుకున్నాయని పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభమైన తర్వాత ఎఫ్‌సీ లేని బస్సులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## వడదెబ్బతో వృద్ధురాలి మృతి


వెంకటమ్మ (ఫైల్ ఫొటో)

వెదురుకుప్పం, జూన్ 1: వడదెబ్బతో మండలంలోని వావిలిచేను గ్రామానికి చెందిన తాతిరెడ్డి నరసింహారెడ్డి భార్య వెంకటమ్మ(74) మృతిచెందింది. శుక్రవారం ఆమె పొలానికి వెళ్లి వస్తుండగా ఎండల తాకిడికి సొమ్మసిల్లి పడిపోయింది. స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మరణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## వాహనం ఢీకొని లైన్‌మ్యాన్ మృతి


మృతిచెందిన ఉదయ్‌కుమార్ రెడ్డి

గంగాధరనెల్లూరు, జూన్1: గుర్తు తెలియని వాహనం ఢీకొని సచివాలయ లైన్‌మ్యాన్ మృతిచెందిన ఘటన శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. సీఐ శంకర్ వివరాల మేరకు.. వేపంజేరి పంచాయతీ సర్విరెడ్డిపల్లె గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి కుమారుడు ఉదయ్‌కుమార్ రెడ్డి (26) చిత్తూరు మండలం తాళంబేడు, సచివాలయంలో లైన్‌మ్యాన్‌గా పనిచేస్తున్నారు. చిత్తూరు నగరంలోని మైదా ఫ్యాక్టరీ వద్ద కాపురం ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి తాళంబేడు గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడంతో గ్రామస్తులు ఆయనకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. మరమ్మతులు చేసి తిరిగి వస్తుండగా సుందరరాజపురం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకుని ఉదయ్ కుమార్ రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## మధురమలై కొండలో ఏనుగుల మకాం


ఇరికిపెంట సమీపంలో మామిడి చెట్లను విరిచేసిన ఏనుగులు

సోమల, జూన్ 1: సోమల మండలంలో సంచరిస్తున్న ఏనుగుల మంద శనివారం రాత్రి ఇరికిపెంట సమీపంలోని మధురమలై కొండలో మకాం వేసినట్లు రైతులు తెలిపారు. కొండ దిగువన ఉన్న ఇర్లపల్లె సమీపం నుంచి మధురమలై కొండకు వెళ్లాయి. ఈ మార్గంలోని మామిడి, టమోటా తోటల్లో సంచరించాయి. నంజంపేట, సరస్వతీపురం, అడుసుపల్లె, గుంతచెరువుపల్లెలో తిరగాడి ఈ కొండలోనే మకాం వేశాయి. దీంతో మేకలు, పశువులు, గొర్రెల కాపరులు కొండకు వెళ్లడానికి భయపడుతున్నారు.

## శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.93 కోట్లు

తిరుమల, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.93 కోట్లు లభించింది. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ శుక్రవారం పరకామణి లెక్కింపులు నిర్వహించి, శనివారం ఉదయం ప్రకటించింది. ఇక, శుక్రవారం 67,873 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 33,532 మంది తలనీలాలు సమర్పించారు.

**టీటీడీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షల విరాళం**

టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు శనివారం రూ.10 లక్షలు విరాళంగా అందింది. చెన్నైకి చెందిన కిరోరిమల్ కాశీరామ్ మార్కెటింగ్ అండ్ ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ విరాళాన్ని అందించింది. శ్రీవారి ఆలయం ముందు సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర ఈ విరాళం డీడీలను టీటీడీ ఈవో ధర్మారెడ్డికి అందజేశారు.

# కుప్పంలో భారీ వర్షం

### జోరు వానలోనూ తగ్గని వేసవి తాపం


కుప్పం రోడ్లపై ప్రవహిస్తున్న వాననీరు


కూలిన ట్రాన్స్‌ఫార్మర్


నేలకూలిన భారీ వృక్షం

కుప్పం, జూన్ 1: కుప్పంలో శనివారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. అయినా వేసవి తాపం ఏమాత్రం తగ్గకపోవడంతో జనం ఎప్పటిలాగే ఉక్కపోతతో అల్లాడిపోయారు. ఉదయం నుంచి మబ్బులు కమ్ముకున్నా ఉష్ణోగ్రతలు 31 నుంచి 36 డిగ్రీల దాకా నమోద య్యాయి. మధ్యాహ్నం మీదట ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు ప్రారంభమయ్యాయి. సాయంత్రం భారీ స్థాయిలో వర్షం ప్రారంభమైంది. జోరుగా కురవడంతో కుప్పంలోని వీధులు జలమయమయ్యాయి. మురుగు కాలువలు రోడ్ల మీదకు పొంగిపొర్లాయి. పట్టణంలోని మూడు రైల్వే అండర్ బ్రిడ్జిల వద్ద వాన నీటితోపాటు మురుగునీటి నిల్వలు కూడా నిలబడిపోయి చిన్నపాటి చెరువులను తలపించాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. విద్యుత్తు సరఫరా లేకపోవడం, బయటకు వచ్చే వీలుకాకపోవడంతో కుప్పం ప్రజలు ఇళ్లలోనే ఉక్కపోతతో మగ్గిపోవాల్సి వచ్చింది.

**కూలిన ట్రాన్స్‌ఫార్మర్, వృక్షాలు**

కుప్పంలో ఈదురు గాలులతో కూడిన వర్షానికి విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు భారీ వృక్షాలు నేలకూలాయి. మండలంలోని పలవేరిమిట్టలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ నేలకు ఒరిగి విద్యుత్తు సరఫరా ఆగిపోయింది. పురపాలక సంఘ పరిధిలోని డీకేపల్లె ప్రాంతంలో భారీ వృక్షాలు దారికి అడ్డుగా పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గోనుగూరు, ఉర్లవోబనపల్లె, దాసేగానూరు, కృష్ణదాసనపల్లె తదితర గ్రామాలలో మామిడికాయలు రాలిపోయి రైతులకు అపార నష్టం తెచ్చిపెట్టింది.



విద్యుదాఘాతంతో మృతి చెందిన పాడి ఆవు - పిడుగుపడి మృతి చెందిన పాడి ఆవు

## పులిచెర్ల మండలంలో గాలివాన బీభత్సం

- విద్యుదాఘాతం, పిడుగుపాటుకు రెండు ఆవుల మృతి

కల్లూరు, జూన్ 1: మండలంలో శనివారం వడగండ్లతో కూడిన గాలివాన బీభత్సం సృష్టించింది. సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. మంగళంపేటలో 11కేవీ విద్యుత్ వైర్లు తెగి ఒక ఆవు మృతి చెందింది. రేణుమాకులపల్లిలో పిడుగుపడి మరో ఆవు మృతి చెందింది. పంటలకు కూడా నష్టం చేకూరింది.

## గుడిపాలలో భారీ నష్టం


కుప్పిగానిపల్లెలో కూలిన ఇంటి పైకప్పు

గుడిపాల, జూన్ 1: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం వీచిన పెనుగాలులకు భారీ నష్టం జరిగింది. ఏఎల్ పురం, నారగల్లు, 197 రామాపురం, కుప్పిగానిపల్లెలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కుప్పిగానిపల్లె దళితవాడలో శాంతమ్మ ఇంటికప్పు కూలింది. నిత్యావసర సరుకులు తడిసిపోయాయి. పిడుగుపాటుకు కొత్తపల్లె దళితవాడకు చెందిన చిన్నకుట్టికి చెందిన మేకలు మృతిచెందాయి. మామిడికాయలు నేలరాలాయి.

**నేలపాలైన మామిడి**


బొమ్మయ్యపల్లె సమీపంలో నేలకూలిన మామిడి చెట్టు

వెదురుకుప్పం : మండలంలోని బొమ్మయ్యపల్లె పంచాయతీలో శనివారం సాయంత్రం వడగళ్ల వాన కురిసింది. దీంతో ఉన్న కొద్దిపాటి మామిడి కాయలు రాలిపోయాయి. సుమారు రూ.5లక్షల వరకు నష్టం జరిగి ఉంటుందని రైతులు తెలిపారు.

# ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ప్రణాళిక

### సుప్రీం ఆదేశాల మేరకు ఐదు వీవీ ప్యాట్ల లెక్కింపు

చిత్తూరు కలెక్టరేట్, జూన్ 1: స్థానిక ఎస్వీసెట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 4వ తేదీ చిత్తూరు పార్లమెంటు స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపునకు అధికారులు పకడ్బందీ ప్రణాళిక రూపొందించారు. మంగళవారం ఉదయం 5 గంటలకే ఉద్యోగులందరూ కళాశాలకు చేరుకుని, వారికి కేటాయించిన విధుల్లో నిమగ్నం కావాలి. తొలుత ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభిస్తారు. అరగంట వ్యవధి తర్వాత 8.30 గంటల నుంచి ఈవీఎంల ఓట్ల లెక్కింపు కొనసాగుతుంది.

**పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఇలా...**

ఈసీఐ మార్గదర్శకాల మేరకు పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు చేపడతారు. ఉదయాన్నే స్ట్రాంగ్‌రూమ్‌ల నుంచి పోస్టల్ బ్యాలెట్ల బాక్సులు తెచ్చి లెక్కింపు ప్రారంభిస్తారు. ఉదయం 8 గంటలతో లెక్కింపు ప్రక్రియ ప్రారంభమౌతుంది. చిత్తూరు లోక్‌సభ స్థానానికి 22,957 పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయి. వీటి లెక్కింపు కోసం 14 టేబుళ్లను ఏర్పాటు చేశారు. అసెంబ్లీ స్థానాల కోసం 20,480 పోస్టల్ బ్యాలెట్లు వచ్చే అవకాశాలున్నాయి. ప్రతి టేబుల్‌కు తొలి రౌండులో 500 చొప్పున పోస్టల్ బ్యాలెట్లు ఇస్తారు. ఆమోదం పొందినవి ఒక పెట్టెలో, తిరస్కరణకు గురైనవి మరోపెట్టెలో వేస్తారు. ఆమోదం పొందిన బ్యాలెట్ పేపర్లను 25 చొప్పున ఒక బండిల్‌గా కడతారు. ఆ తర్వాత ఒక్కొక్క బండిల్‌లోని 25 పత్రాలను అభ్యర్థుల వారీగా వేరుచేసి వారికి కేటాయించిన బాక్సుల్లో వేస్తారు. ఇలా నియోజకవర్గంలో ఉన్న పోస్టల్ బ్యాలెట్లన్నీ రౌండ్ల వారీగా లెక్కిస్తారు.

**అంతా ఆన్‌లైన్ ద్వారానే...**

ఈటీపీబీఎస్ (ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టం)లో వచ్చిన సర్వీసు ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు జరిగాయి. ఒక్కో ఓటుకు సంబంధించి నాలుగు సార్లు స్కానింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే జరుగుతాయి. ఇందుకోసం ఇంటర్నెట్ సదుపాయం ఉన్న కంప్యూటర్లను కౌంటింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేశారు. సోమవారం సాయంత్రం వరకు వచ్చిన కవర్లను కలెక్టర్ కార్యాలయంలో భద్రపరిచి స్ట్రాంగ్‌రూమ్‌కు తరలిస్తారు. మంగళవారం ఉదయం ఈవీఎం ఓట్ల లెక్కింపుకు ముందుగా వచ్చిన వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటారు.

**వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపు**

సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో ర్యాండమైజేషన్‌గా ఎంపిక చేసిన ఐదు వీవీప్యాట్ స్లిప్పులను లెక్కిస్తారు. సాంకేతిక కారణంగా కంట్రోల్ యూనిట్ రిజల్ట్ బటన్ పనిచేయకపోయినా, ఫారం-17లో పోలింగ్ ఆఫీసర్ నమోదు చేసిన ఓట్లకు ఈవీఎంలో ఓట్ల సంఖ్యకు తేడా వచ్చిన సందర్భంలో వీవీ ప్యాట్ స్లిప్పులను పరిగణనలోకి తీసుకుని చివర్లో లెక్కిస్తారు.

# కాలం చెల్లిన కిట్స్‌తో తాగునీటి పరీక్షలు

### ప్రజల ఆరోగ్యంతో చెలగాటం



కిట్లలో సేకరించిన తాగునీటి శ్యాంపిల్స్ - కిట్ల గడువు తేదీ వివరాలు

వెదురుకుప్పం, జూన్ 1 : కాలం చెల్లిన కిట్స్‌లో తాగునీటి పరీక్షలు చేస్తూ ప్రజారోగ్యంతో మండల యంత్రాంగం ఆడుకుంటోంది. వర్షాలు రానున్న నేపథ్యంలో కలుషితం కాని నీటిని ప్రజలకు అందించాలన్న ఉద్దేశంతో కిట్లతో తాగునీటి పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. ఈ బాధ్యతను గ్రామీణ తాగునీటి సరఫరా అధికారుల(ఆర్‌డబ్ల్యుఎస్)కు అప్పగించింది. అయితే అధికారులు కాలం చెల్లిన కిట్స్‌తో తాగునీటి పరీక్షకు శ్యాంపిల్స్ సేకరించడం విమర్శలకు తావిస్తోంది. మండలంలో 25 గ్రామ పంచాయతీలు, 13 గ్రామ సచివాలయాలున్నాయి. వీటి పరిధిలో 222 హేబిటేషన్లు ఉన్నాయి. ఈ హేబిటేషన్లలో 299 శ్యాంపిల్స్ సేకరించాలని ప్రభుత్వ నిబంధన. 266 చోట్ల శ్యాంపిల్స్ సేకరించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. మిగతా 33 చోట్ల శ్యాంపిల్స్ సేకరించాల్సి ఉంది. అయితే ఈ కిట్స్ గడువు ఈనెల 10వ తేదీ నాటికి ముగిసిపోయింది. 29వ తేదీన శ్యాంపిల్స్ సేకరించారు. గడువు తీరిన కిట్ల ద్వారా శ్యాంపిల్స్ సేకరిస్తే ఫలితాలు కచ్చితంగా వస్తాయా అన్న అనుమానాలు కొందరు సచివాలయ ఉద్యోగులే వ్యక్తం చేయడం చర్చనీయాంశమైంది.

**ఉన్నతాధికారుల ఆదేశాలతోనే..**

మండల ఉన్నతాధికారుల ఆదేశాలతోనే ఆ కిట్స్‌తో శ్యాంపిల్స్ సేకరించాం. కాలం చెల్లి ఇరవై రోజులే అయింది.. చెయ్యొచ్చు అన్న ఆదేశాలతోనే చేశాం. ప్రభుత్వం నుంచి కిట్స్ రావాల్సి ఉంది. తాజా కిట్స్‌రాగానే మళ్లీ శ్యాంపిల్స్ సేకరించి పరీక్షకు పంపిస్తాం.

- తిమ్మరాజులు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ

## కిక్కిరిసిన జపాలి



జపాలిలో భక్తుల రద్దీ - హనుమాన్ మాల భక్తులు

తిరుమల, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): హనుమజ్జయంతి సందర్భంగా తిరుమలలోని జపాలి క్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. శుక్రవారం రాత్రి నుంచే భక్తులు భారీగా చేరుకోవడం క్షేత్రం రద్దీగా మారింది. శనివారం ఉదయం ఆలయంలో అభిషేకాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటలకు టీటీడీ తరఫున ఈవో పట్టువస్త్రాలు సమర్పించారు. ఆదివారం ధర్మగిరి వేదపాఠశాలలలో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం జరుగుతుందని ఈవో తెలిపారు. 2,823 శ్లోకాలను పండితులు నిరంతరాయంగా 18 గంటల పాటు పా రాయణం చేస్తారన్నారు. అలాగే శ్రీవారి ఆలయం ముందున్న బేడి ఆంజనేయస్వామి ఆలయంలోనూ ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం మొదటిఘాట్‌లోని ఏడో మైలు ప్రసన్న ఆంజనేయస్వామి వద్ద కూడా పూజలు జరిగాయి. ఇక, శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనానికి నిత్యం పరదాలు ఇచ్చే తిరుపతికి చెందిన మణి జపాలి హనుమంతునికి కూడా పరదాలు అందజేశారు. హథీరాంజీ మఠం మహంతు ఓం ప్రకాష్ దాస్‌జీ, వైఖానస ఆగమ సలహాదారు మోహనరంగాచార్య, డిప్యూటీఈవోలు లోకనాథం, సెల్వం, పారుపత్తేదార్ తులసీ ప్రసాద్, ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠం పండితులు తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9160195583, 9703618708, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

**CHANGE OF NAME**
I ,YADAGIRI JAGADHAMBA (Old Name) W/o YADAGIRI LAKSHMIPATHI NAIDU, Passport No.H9436245, R/at 16-30, Veerlagudipalle, Vavilothota, Puthalapattu, Chittoor AP-517127 have changed my name to VEDHAGIRI JAGADAMBA (New Name).
AJT - 3064

**WANTED**
తిరుపతి, తిరుచానూరు మెయిన్ రోడ్ నందు నూతనంగా ప్రారంభించబడిన లాడ్జ్ నందు పనిచేయుటకు హోటల్ రంగంలో అనుభవం కలిగిన ఇంగ్లీష్ మాట్లాడ కలిగిన, కంప్యూటర్ నాలెడ్జ్ కల రిసెప్షనిస్ట్ 2 Nos, రూమ్ బాయ్స్ 2Nos కావలెను Cont.: 94405 81161, 91105 50998.
AJT - 3065

**RENT / LEASE**
తిరుపతి శివజ్యోతినగర్ డి.నెం. 20/3/100-బి1 4 అంతస్తుల కమర్షియల్ భవనం 12,000 చ.అ. హాస్పిటల్స్, బ్యాంకులకు, ఆఫీసులకు, IT కంపెనీలకు&స్కూల్స్ అద్దెకు/లీజు 9000278385
AJT-3041

**RHEUMATOLOGY**
డా.పి. దామోదరం, MD., DM (NIMS) రుమటాలజిస్ట్ - కీళ్లవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజి సెంటర్, Opp: SBH Bank, జయనగర్, తిరుపతి. సెల్: 9391344644, 7702322499
AJT-179822

**వరుడు కావలెను**
కాపు / డాక్టర్ / MBBS, MD / 5"4 / తెలుపు / అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. అన్ని కులాల వారి పెళ్లి సంబంధాల కొరకు సంప్ర॥ తోట రవినాయుడు(బీటెక్), మధుమల్లి మ్యారేజెస్, ఒంగోలు, సెల్: 93921 92193
AJO-183919

**REALESTATE VENTURE**
రియల్ ఎస్టేట్ వెంచర్లు, ఫామ్ లాండ్స్, ఇండిపెండెంట్ ఇల్లు, డూప్లెక్స్ హౌసెస్, విల్లాస్, అపార్ట్మెంట్స్, కమర్షియల్ ప్లాట్స్, అప్రూవల్ ప్లాట్స్ అతి తక్కువ ధర నుండి మీకు అవసరమైన బడ్జెట్ చూపబడును సంప్ర . 70958 77266, 91105 49394
AJT - 154837

**WANTED**
Tirupati - Safe Heavens Infra Pvt. Ltd. కంపెనీలో పనిచేయుటకు (1) అనుభవం కలిగిన డిగ్రీ చదివి కంప్యూటర్‌పై కమాండ్ కలిగిన System Operator - Male కావలెను. Salary : 15K, (2) అనుభవం కలిగిన డ్రైవర్ కావలెను (ఫ్రీ వసతి) Salary - 18K (3) ఆఫీస్ బాయ్ కావలెను (ఫ్రీ వసతి) Salary - 10K, Cont. No. 80999 58889
AJT - 3058

**NEUROLOGIST**
డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాలు నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.
AJT - 179821

**PLOTS FOR SALE**
పూడి Rly Stnకి దగ్గర్లో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి గుడికి వెళ్లు దారిలో ఓపెన్ ప్లాట్స్ లభించును. రూ.1 అం.35 వేలు నుండి 50 వేలు వరకు. సెల్: 86396 04626
AJT-3035

**WANTED**
వాంటెడ్ టీచర్స్, మాతృశ్రీ ఇంగ్లీష్ మీడియం స్కూల్, రైల్వే కాలనీ, తిరుపతి. మ్యాథ్స్, సైన్స్, సోషియల్, ఆయాలు, సెక్యూరిటీ.కాంటాక్ట్ నెంబరు 73822 88751.
AJT - 187357

**FLAT FOR SALE**
ఫ్లాట్ ఫర్ సేల్ అమిగోస్ అపార్ట్మెంట్ నందు 3 BHK అమ్మకము కలదు Sft 4000 Total 1775 అమ్యూనిటీస్ చార్జెస్ 4,50,000 ఎక్స్ట్రా. మంగళం రోడ్‌లో డీమార్ట్ ఎదురుగా ప్రక్కన Cell No 90595 20007.
AJT - 3063

**HOUSE FOR SALE**
నార్త్ ఫేసింగ్ G+2 హౌస్, 13 అంకణాలు, పూలవీధి, ప్రకాశంరోడ్, తిరుపతి, అద్దె ఆదాయం: 21000 సంప్రదించండి: 9908650529, 9986329469
AJT-179940

**PLOT FOR SALE**
Rs. 1,75,000/-లకే తిరుపతి పాపానాయుడుపేట వద్ద, & Rs. 5,99,000/-లకే శ్రీ వెంకటేశ్వరునిగుడి దగ్గరగా అప్పలాయగుంట వద్ద సకల సదుపాయాలతో తక్షణ రిజిస్ట్రేషన్. సెల్: 83090 97277
AJT-3050

**వెంటనే కావలెను**
మీ ఇంటి వద్దనే పర్మనెంటుగా పనిచేయుటకు ఉద్యోగాలు కలవు. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్ర. : 90005 01743
AJT - 187103

**బంగారం కొనబడును**
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA- 189255

**పాఠకులకు ముఖ్య గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

# పలమనేరు
## కుప్పం/పుంగనూరు

## దళితకుటుంబాన్ని వెలివేసిన వారిని శిక్షించాలి


సమావేశంలో మాట్లాడుతున్న డీవీమునిరత్నం

పలమనేరు, జూన్1: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పర మాలపల్లి గ్రామంలో తాం త్రిక పూజలు అడ్డుకొ న్నాడన్న నెపంతో బాలరాజు అనే దళితుడి కుటుం బాన్ని వెలివేసి సాంఘిక బహిష్కు రణ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మానవ హక్కుల సంఘం నాయకులు డీవీ.మునిరత్నం, వేలాయుధం డిమాండు చేశారు. శనివారం పలమ నేరులోని మానవహక్కుల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బాలరాజు కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠినంగా వ్యవహరిం చాలన్నారు. ఈ సమావేశంలో మానవహక్కుల సంఘం నాయకులు పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం ద్రౌపదీ కల్యాణోత్సవం

సోమల, జూన్ 1: మండలంలోని భారతం మిట్టలో మహాభారత యజ్ఞం సందర్భంగా శనివారం రాత్రి ద్రౌపదీ కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం పీలేరు వెంకటేశ్వర నాటక మండలి సభ్యులు ద్రౌపతీదీ కల్యాణ ఘట్టాన్ని నాటకం రూపంలో ప్రదర్శించారు. భక్తులు రాత్రి జాగరణతో కల్యాణ ఘట్టాన్ని తిలకించి చదివింపులు చేశారు. లైన్‌మన్ సుబ్రహ్మణ్యం భక్తులకు అన్నదానం చేశారు. సోమల, ఇరికిపెంట, నంజంపేట, దిడ్డివారిపల్లె, చెన్నయ్యగారిపల్లె, పాయలవారిపల్లె, రాశెట్టివారి పల్లె, గన్నావారిపల్లె, నీలావారిపల్లె తదితర గ్రామాల భక్తులు తరలివచ్చారు.

## కౌంటింగ్‌లో శాంతియుతంగా మెలగాలి


రొంపిచెర్ల టీడీపీ కార్యాలయంలో ఏజెంట్లకు శిక్షణలో చల్లాబాబు

రొంపిచెర్ల, జూన్1: ఎన్నికల కౌటింగ్ కేంద్రంలో ఎన్నికల అధికారుల నియమ నిబం. ధనలకు అనుగుణంగా నడుచుకోవాలని పుంగనూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి ఏజెంట్లకు సూచించారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాల యంలో కౌంటింగ్ ఏజెంట్లకు పార్టీ ఆదేశాలను, కౌంటింగ్ నిర్వహించే విధానాన్ని ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు, చౌడే పల్లి, సోమల, సదుం, రొంపిచెర్ల, పులిచెర్లకు చెందిన ఏజెంట్లు పాల్గొన్నారు.

## బోయకొండలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణం


టవర్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న తిరుపతి బీఎస్ఎన్ఎల్ సీజీఎం మోహన్

చౌడేపల్లె, జూన్1: ప్రముఖ పుణ్య క్షేత్రమైన బోయ కొండలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నాయని తిరుపతి బీఎస్ఎన్ఎల్ సీజీఎం మోహన్ పేర్కొన్నారు. శనివారం ఆయన బోయకొండపై నిర్మిస్తున్న బీఎస్ఎన్ఎల్ 4జీ సెల్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు నాణ్యతగా వేగంగా జరుగుతున్నాయని, టవర్ నిర్మాణం పూర్తయితే ఆలయ అవసరాలతో పాటు భక్తులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## 4 నుంచి సల్లాపురమ్మ ఉత్సవాలు

బైరెడ్డిపల్లె, జూన్ 1 : బైరెడ్డిపల్లెలో వున్న సల్లాపురమ్మ ఆలయ ఉత్సవాలు ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తేదీ గంగపూజ, గణపతిపూజ, ప్రధాన కలశస్థాపన, నవగ్రహ హోమం, 5వతేదీ కలశారాధన, దుర్గాహోమం, మృత్యుంజయ హోమం, పూర్ణాహుతి, చక్రకుంకుమార్చన, పుష్పపల్లకీ సేవ, 6వ తేదీ వసంతోత్సవం జరుగుతుందని వివరించారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## అంజనాద్రిలో వైభవంగా గంగమ్మ జాతర


అంజినాద్రి గ్రామంలో ప్రత్యేక అలంకరణతో గంగమ్మ

గుడుపల్లె, జూన్ 1: మండలంలోని అంజ నాద్రి గ్రామంలో నెల కొన్న గంగమ్మ ఆలయంలో శనివారం వైభవంగా గంగమ్మ జాతర జరిగింది. ఉదయం గంగమ్మ ఆల యంలో అమ్మవారికి పూజారులు అభిషే కాలు, పూజలు నిర్వ హించి ప్రత్యేక పుష్పా లతో అలంకరించారు. మహి ళలు పిండిదీపాలతో మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. ఆ తరువాత పొంగళ్లు పెట్టి, పిండిదీపాలు వెలిగించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో పడి పంటలు బాగా పండాలని, ఎలాంటి అంటు వ్యాధులు రాకుండా కాపాడాలని ప్రజలు అమ్మవారిని వేడుకొన్నారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పుష్పాలతో అలంకరించి, పచ్చిగెరిగె, మంగళవాయిద్యాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఆ తరువాత భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం చేశారు. మహిళలు అమ్మవారికి కర్పూర హారతులు సమర్పించారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు.

# జై..భజరంగభళి

- వాడవాడలా హనుమాన్ జయంతి
- అంజనీపుత్రుడికి అభిషేకాలు
- భక్తులకు అన్నదానాలు






పలమనేరు మండలం పెంట గ్రామ సమీపంలో హనుమజ్జయంతి సందర్భంగా విశేష అలంకరణలో హనుమంతుడు, చౌడేపల్లెలో ప్రత్యేకాలంకారంలో కమలాంజనేయస్వామి, సోమల సమీపంలోని అభయాంజనేయ స్వామి పెద్దగొట్టిగల్లు ఆలయంలో హనుమాన్‌కు పూజలు, పులిచెర్ల మండలం చల్లావారిపల్లిలో విశేషాలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న హనుమంతుడు

పలమనేరు, జూన్1 : పలమనేరులో శనివారం హనుమజ్జయంతిని ఘనంగా నిర్వహించారు. మొరం పంచాయతీ పెంట గ్రామం వద్ద వెలసిన ఆంజనేయస్వామి ఆలయం, పలమనేరు సమీపం లోని జాతీయ రహదారి పక్కన వెలసిన ఆంజ నేయ స్వామి ఆలయం, పలమనేరు బజారు వీధి లోని సీతా రామాంజనేయస్వామి, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

**సోమల:** సోమల - సదుం మార్గంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో ధర్మకర్త వాసు దేవయ్య భక్తులకు తీర్థప్రసా దాలు అందించారు. అన్నదానాలు చేశారు. దిడ్డివారిపల్లె వద్ద, నంజంపేట, ఇర్లపల్లె, అగ్రహారం, సూరయ్య గారిపల్లె, ఎర్రనాగులపల్లె, కరకమంద, కందూరు తదితర ఆలయాల్లో విశేషపూజలు చేశారు.

**రొంపిచెర్ల:** మండలంలోని పెద్దగొట్టిగల్లు, చిచ్చిలివారిపల్లె, బొమ్మయ్యగారిపల్లె, లంకి పల్లెవారిపల్లె గ్రామాల్లోని హనుమాన్ ఆల యాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. స్వామికి అభిషేకాలు, అర్చనలు, తమలపాకుల హారాలు వేసి పూజించారు.

**కల్లూరు:** పులిచెర్ల మండలంలోని చల్లావారి పల్లి, కుమ్మరపల్లి, దేవళంపేట, రాయవారిపల్లిలో వెలసిన వీరాంజనేయస్వామి ఆలయాల్లో ఆంజ నేయుడికి ప్రత్యేకపూజలు చేశారు. చల్లావారిపల్లి ఆలయ ప్రాంగణంలో ఇస్కాన్ వారిచే హరినామ సంకీర్తనలు ఆలపించారు. పలు ఆలయాల్లో అన్నదానాలు చేశారు.

**చౌడేపల్లె:** స్థానిక కమలాంజనేయ స్వామికి వేదపండితులు పంచామృతాభిషేకాలు నిర్వహిం చారు. ప్రత్యేకంగా అలంకరించి భక్తులు దర్శనం కల్పించారు. మిద్దింటి కిశోర్ ఆధ్వర్యంలో భక్తుల కు అన్నదానం చేశారు. అలాగే పుంగ నూరుకు చెందిన కమల్ స్వామివారికి మకరతోరణం విరాళంగా ఇచ్చారు. అలాగే మండలంలోని సత్య ప్రమాణాలకు నిలయమైన అంజనేయస్వామి, చౌడగానిపల్లె, స్థానిక హరిమందిరంలో, కర్ణం వారిపల్లె, 29ఏ చింతమాకులపల్లె, బిల్లేరు ఆలయాల్లో హనుమం తుడికి పూజలు చేశారు.


**పుంగనూరు:** పుంగనూరు పట్టణం, మండ లంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలతో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పుంగనూరు సమీపంలోని హనుమంతరాయదిన్నె వద్ద వెలసిన వీరాంజనేయ స్వామి, కోనేరు సమీపంలో కొలువైన ఆంజనేయ స్వామి, రాంపల్లె, భీమగానిపల్లె బైపాస్ రోడ్డులో, సుబ్బమ్మ చెరువు మొరవలో, అరవపల్లె వద్ద వెల సిన ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. స్థానిక తోపుమఠం వద్ద వెలసిన వీరాంజనేయ స్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో సీతారాముల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల్లో ఆంజనేయ స్వామిని మంగళ వాయి ద్యాలతో ఘనంగా ఊరేగించి స్వామివారి జయంతి ఉత్సవాలు నిర్వ హించి భక్తులకు అన్నదానాలు చేశారు. హను మాన్ చాలీస్ పారాయణం, భజనలతో ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి.

**గుడుపల్లె:** మండలంలోని కనమనపల్లెలో వెలసిన ఆంజినేయస్వామి ఆలయంలో మూల విగ్రహానికి అర్చకుల ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. గణపతి పూజ, హోమం నిర్వహించారు. ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని రంగురంగు పుష్పాలతో అలం కరించి ఊరేగించారు.

**పెద్దపంజాణి:** పెద్దపంజాణి మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని పంచముఖాంజ నేయస్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకం, ఆకుపూజ, అన్నదానం, అఖండ దీపం కార్యక్ర మాలు నిర్వహించారు. దిన్నెపల్లె భక్తాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. రాయలపేట, నడింపల్లె, చలమంగళం, ముత్తుకూరు, కమ్మినాయనపల్లె ఆంజనేయ స్వామి ఆలయాలలో ప్రత్యేకపూజలు, అన్నదానం నిర్వహించారు.

**బైరెడ్డిపల్లె:** మండలంలోని నెల్లిపట్ల గ్రామంలో జీర్ణోద్ధరణ గావించిన ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ కుంభాభిషేకం ఘనంగా జరిగింది. అర్చకులు మురళీకృష్ణాచార్యులు, రూపేష్ స్వామి వారి మూలవిరాట్‌కు అభిషేకంచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలశస్థాపన, పూర్ణా హుతి, హోమాలు చేశారు. ● బైరెడ్డిపల్లెలోని వీరాంజనేయస్వామి ఆలయం, తొరడి గ్రామంలో కొలువైన భక్తాంజనేయస్వామి ఆలయంలో విశేషపూజలు జరిగాయి. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.





1. పుంగనూరులో ప్రత్యేక అలంకరణలో ఆంజనేయుడు
2. కనమనపల్లెలోని ప్రత్యేక అలంకరణలో ఆంజనేయుడు
3. పెద్దపంజాణిలో ప్రత్యేక పూజలందుకున్న పంచముఖాంజనేయస్వామి,
4. బైరెడ్డిపల్లె మండలం నెల్లిపట్లలో ఆంజనేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

## వంట కార్మికులకు శిక్షణ



గుడుపల్లె, జూన్ 1: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పిల్లలకు వంటలు వండే విధానంపై ఒక్కరోజు శిక్షణ కార్య క్రమాన్ని ఎంఈవో లక్ష్మయ్య ప్రారంభిం చారు. శిక్షణ అధికారులు వంట కార్మికులకు ప్రభుత్వం రోజు వారీగా ఇచ్చిన మెను ప్రకారం ఏ విధంగా వండాలి, పదార్థాల నాణ్యతను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి తెలియజేశారు. అలాగే వడ్డించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షయ పాత్ర ఫౌండేషన్ నిర్వహకులు, వంట కార్మికులు పాల్గొన్నారు.

## అటెండర్‌పై సీనియర్ అసిస్టెంట్ దాడి


గాయపడ్డ అటెండర్

పెద్దపంజాణి, జూన్ 1: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్న వెంకటరమణపై అదే కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాజేంద్ర దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. స్థానికుల కథనం మేరకు.. వెంకటరమణ ఎంపీడీవో కార్యాలయంలో అటెండరుగా విధులు నిర్వహిస్తున్నాడు. సీనియర్ అసి స్టెం టుగా పనిచేస్తున్న రాజేంద్ర తరచూ సిబ్బందితో అమర్యాదగా ప్రవర్తించేవాడు. ఈ క్రమంలో శనివారం ఎంపీడీవో కార్యాల యానికి జిల్లా కేంద్రం నుంచి మెటీరియల్ వచ్చింది. వచ్చిన మెటీరియల్ తీసుకెళ్లి కార్యాల యంలో పెడుతున్న సిబ్బందిపై కస్సుబుస్సులాడుతూ అక్కడే ఉన్న అటెండర్ వెంకటరమణపై దాడి చేశాడు. ఆయన ముఖంపై గాయాలయ్యాయి. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## 6న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు

పుంగనూరు రూరల్, జూన్1: ఈనెల 6వ తేదీ పుంగ నూరు మండలం అడవినాథునికుంట ఏపీ మోడల్ స్కూల్‌లో 7, 8, 9 తరగతుల్లో విద్యార్థుల ప్రవేశానికి పరీ క్షలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమా తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ప్రవేశ పరీక్షలకు ఈ నెల 5తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని, 6వ తేదీ ఉదయం 10 నుంచి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. పరీక్ష ఫలితాలు 8 తేదీ నోటీసు బోర్డులో పెట్ట నున్నట్లు తెలిపారు.

# సోమల మామిడి న్యూఢిల్లీకి

సోమల, జూన్ 1: సోమలలో మామిడి మండీలు కాయల కొనుగోలుకు శ్రీకారం చుట్టడంతో రైతులు తమ మామిడిని మండీలకు తరలిస్తున్నారు. వ్యాపారస్తులు రైతుల నుంచి కొనుగోలు చేసిన కాయలను న్యూఢిల్లీ, మహారాష్ట్ర వంటి దూరప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇందుకోసం లారీలు ఆప్రాంతం నుంచి సోమలకు చేరుకున్నాయి. శనివారం సోమల మార్కెట్‌లో ఖాదర్ రకం కిలో 52, పుల్లూర కిలో రూ.36, బేనిషారకం రూ.50, తోతాపురి కిలో రూ.30 పలికింది. నాణ్యత బట్టి ధరలు నిర్ణయం చేస్తున్నారు. సోమల మండలంలో విస్తారంగా మామిడి తోటలు ఉండడంతో వ్యాపారస్తులు కొనుగోలుకు శ్రీకారం చుడుతున్నారు. అలాగే పెద్దఉప్పరపల్లెలో మామిడి మండీలు ఏర్పాట్లు చేసుకున్నారు. ప్రస్తుత ధరలు ఆశాజనకంగానే ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది పంటలు ఆశించిన మేరకు లేక పోయినా ధరలు ఉండడంతో కాపు ఉన్న హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెద్దఉప్పరపల్లె, ఆవులపల్లె, అన్నెమ్మగారిపల్లె, పేటూరు, సోమల, నంజంపేట, నెల్లిమంద తదితర పంచాయతీల్లో వందల ఎకరాల్లో మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. సోమల మార్కెట్‌కు చౌడేపల్లె, సదుం, కలికిరి తదితర మండలాల నుంచి మామిడి కాయలు వస్తున్నాయి.



సోమల ప్రైవేటు మార్కెట్‌లో పుల్లూర రకం కాయలు, లారీలకు మామిడి కాయల ట్రేలను భర్తీ చేస్తున్న కూలీలు

## మోదుగులపల్లెలో లోపించిన పారిశుధ్యం


మోదుగులపల్లె వీధుల్లో ప్రవహిస్తున్న మురుగునీరు

పుంగనూరు రూరల్, జూన్1: మండలంలోని మోదుగు లపల్లెలో పారిశుధ్యం లోపించింది. దోమలకు నిలయంగా మారుతోంది. గ్రామంలోని ఇళ్ల నుంచి వెలువడే వ్యర్థపు నీరు వీధులపై ప్రవహించడంతో దోమలు పెరిగి అంటు రోగాలు ప్రబలుతున్నాయని గ్రామస్తులు వాపోయారు. కొద్దిపాటి వర్షం కురిసినా వీధుల్లో నీరు నిల్వతో ఇబ్బం దిగా ఉంది.. గ్రామంలో సీసీ రోడ్డు వేసి కాల్వలు నిర్మించ కపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు ని ల్వ ప్రాంతాల్లోనే తాగునీటి కొళాయిలు ఉండటం వల్ల ఎక్కడ నీరు కలుషితమవుతోందని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఇళ్ల నుంచి వెలువడే వ్యర్థపునీరు వీధులపై ప్రవహించకుండా, దోమల నివార ణకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరు తున్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ స్విచ్ బోర్డు


విద్యుత్ స్విచ్‌బోర్డు సరిగా లేకపోవడంతో బయటే వేలాడుతున్న వైర్లు

పుంగనూరు రూరల్, జూన్1: నిత్యం రోగులతో కిటకిట లాడే పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రిలో విద్యుత్ స్విచ్ బోర్డు మరమ్మతుకు గురై ప్రమాదకరంగా ఉంది. ప్రతిరోజూ వందల మంది రోగులు ఆరోగ్య సమస్యలపై ఆస్పత్రికి వస్తుంటారు. అయితే ఆస్పత్రిలోపలుచోట్ల విద్యు త్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయకుండా వదిలివేయడంతో వైర్లు వేలాడుతున్నాయి. నిత్యం ఆ దారిలో తిరిగే రోగులు ఎక్కడ విద్యుత్‌వైర్లు తగులుతాయోనని భయాందోళన చెందుతున్నారు. ఆస్పత్రి అధికారులు స్పందించి స్విచ్‌బోర్డును సరిచేసి వైర్లు బయటలేకుండా చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.




## ఇసుక అక్రమ రవాణాను అరికట్టరా..?



కుప్పం- పాగురుపల్లె మార్గంలో, శెట్టిపల్లె మార్గంలో సాగుతున్న ఇసుక ట్రాక్టర్‌లో రవాణా

గుడుపల్లె, జూన్ 1: మండలంలోని మట్టి నుంచి ఇసుకను తయారు చేసే కేంద్రాల ద్వారా సాగే ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. కనమనపల్లె, మామగానిపల్లె, కంచిబందార్లపల్లె, గుండ్లసాగరం, చీకటిపల్లె, సోడిగానిపల్లె, పెద్దబజనవాడ పంచాయతీలోని గ్రామాల్లో మట్టి నుంచి ఇసుకను తయారు చేసే కేంద్రాలు విచ్చల విడిగా నడుస్తున్నాయి. ఈ కేంద్రాల నుంచి రోజూ భవన నిర్మాణాలకు ఇసుకను ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్నారు. ఇసుక ట్రాక్టర్లు మితిమీరిన వేగంతో మండలంలో వివిధ మార్గాల్లో రాకపోకలు సాగిస్తుండడంతో ప్రజలు ప్రమాదాల బారినపడుతున్నారు. అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## సౌత్‌జోన్ క్రికెట్ జట్టుకు ఎంపికైన కడపనత్తం విద్యార్థిని


చరిత

బైరెడ్డిపల్లె, జూన్ 1 : అండర్-15 సౌత్‌జోన్ బాలికల క్రికెట్ జట్టుకు మండలంలోని కడపనత్తం జడ్పీఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని చరిత ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం నందగోపాల్‌రెడ్డి, పీడీ చిరంజీవి తెలిపారు. ఇటీవల తిరుపతి తుమ్మలగుంట మైదానంలో జరిగిన ఎంపిక పోటీల్లో చరిత ఉత్తమ క్రీడాప్రతిభతో సౌత్‌జోన్ జట్టుకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ నెల 2 నుంచి 6 తేదీ వరకు నెల్లూరులో జరగనున్న అంతర జిల్లాల బాలికల క్రికెట్ పోటీల్లో చరిత పాల్గొంటున్ననట్లు తెలిపారు. చరితను పలువురు అభినందించారు.

## అత్యాచారం కేసులో ముగ్గురిపై కేసు

నగరి మే1: నగరిలో సామూహిక అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటనారాయణ తెలిపారు. పోలీసుల కథనం మేరకు నగరి సమీపంలో 22 సంవత్సరాల యువతిపై ముగ్గురు యువకులు ఈ ఏడాది ఏప్రిల్ 26న అత్యాచారం చేశారు. బాధితురాలు బుద్ధిమాంద్యురాలు కావడంతో సమాచారం వెంటనే బయటకు రాలేదు. తరచూ అనారోగ్యంతో బాధపడుతున్న యువతిని ఆమె వదిన వైద్యశాలకు తీసుకెళ్లగా అత్యాచారానికి గురైనట్లు గుర్తించారు. 31న బాధిత యువతి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతోనిందితులు నేతాజీ, దేవా, ధనుష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ నరసింహమూర్తి తెలిపారు.

# చిత్తూరు
## జీడీ నెల్లూరు/పూతలపట్టు/నగరి

## అన్నదాన కార్యక్రమానికి రూ.లక్ష విరాళం



దాతకు విరాళం పత్రాన్ని అందిస్తున్న సూపరింటెండెంట్ వాసు

ఐరాల(కాణిపాకం), జూన్1: కాణిపాక వరసిద్ధుడి ఆలయంలో అన్నదానానికి తిరుపతికి చెందిన నాగేశ్వరవర్మ శనివారం రూ.1,00,116 విరాళంగా అందించారు. దాతను సూపరింటెండెంట్ వాసు ఆహ్వానించి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనానంతరం నాగేశ్వరవర్మను వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు. తీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి



నిర్వాహకులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో శ్రీధర్ రాజు

నింద్ర, జూన్ 1: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంఈవోలు వసుమతిదేవి, శ్రీధర్ రాజు అన్నారు. శనివారం నింద్ర ఉన్నత పాఠశాలలో మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి మంచి భోజనం పెట్టాలన్నారు. వంట పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు, నైమా, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

**నగరి:** మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శనివారం స్థానిక పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాల్సిన భోజనాలపై పోటీలు పెట్టి బహుమతులను ప్రదానం చేశారు. ఎంకొత్తూరు ఉన్నత పాఠశాల ప్రథమ, బాలికల ఉన్నత పాఠశాల ద్వితీయ, పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తృతీయ బహుమతులను సాధించారు.

## ఈ గుంతకు మరమ్మతు చేయండి



కార్వేటినగరం, జూన్ 1: ఆరోకేవిపేట గ్రామానికి వెళ్లే తారు రోడ్డుపైన ఉన్న గుంత ప్రమాదకరంగా తయారైంది. గతంలోనీటి కాలువకు ఉన్న బండలను తీసివేశారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనచోదకులకు, పాదచారులకు ప్రమాదకరంగా తయారైంది. తెలియని వ్యక్తులు రాత్రిపూట ఈ మార్గంలో ప్రయాణం చేస్తే రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. గుంతలపైన ఉన్న రాతి బండలను బాగు చేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

## బాలక్రిష్ణాపురంలో పందెం రాయుళ్ల సందడి

పాలసముద్రం, జూన్ 1: అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరో రెండ్రోజుల్లో వెలువడనున్న నేపథ్యంలో కొందరు బెట్టింగులకు పాల్పడుతున్నారు. పాలసముద్రం మండలం బాలక్రిష్ణాపురంలో ఇద్దరు రియల్టర్లు భారీగా పందెం వేసుకున్నారు. కూటమి అభ్యర్థులతోపాటు చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ఒకరు, జగనే తిరిగి ముఖ్యమంత్రి అవుతారని మరొకరు రూ.5లక్షలు చొప్పున బెట్టింగులకు దిగారు. ఈ పందెంపై మండలంలో ఆసక్తి నెలకొంది.

## మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం



మాట్లాడుతున్న ఎంఈవో త్యాగరాజులురెడ్డి

తవణంపల్లె, జూన్ 1: విద్యార్థులకు పోషక విలువలు కూడిన భోజనం అందించాలని ఎంఈవో త్యాగరాజులురెడ్డి సూచించారు. శనివారం తవణంపల్లె జడ్పీ హైస్కూల్‌లో భోజనం తయారీపై మధ్యాహ్న భోజన కార్మికులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారమే భోజనం అందించాలన్నారు. భోజనం తయారీపై శిక్షణ పొందిన రిసోర్సు పర్సన్ల ద్వారా మధ్యాహ్న భోజన కార్మికులకు అవగాహన కల్పించారు. భోజన కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కల్పవృక్ష వాహనంపై శ్రీ వేణుగోపాలస్వామి



కార్వేటినగరం, జూన్ 1: కార్వేటినగరం టీటీడీ వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం కల్పవృక్ష వాహనంపై స్వామివారు మాడవీధుల్లో ఊరేగారు. సాయంత్రం ఆలయంలో స్వామివారికి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం సర్వభూపాల వాహనంపై స్వామి వారు పురవీధుల్లో ఊరేగారు. కార్యక్రమంలో టీటీడీ అధికారులు పాల్గొన్నారు

## చర్చి నిర్మాణానికి రూ.60వేల వితరణ

నగరి మే1: నాగలాపురం మండలం కృష్ణాపురం పంచాయతీలోని సీపీఎం చర్చి పాస్టర్ లారెన్స్ క్రీస్తు సంఘానికి చర్చి ద్వార బంధాల ఏర్పాటుకు విరాళం అందజేశారు. నగరికి చెందిన రాష్ట్ర జైభీమ్ సేన అధ్యక్షులు రామచంద్రన్ కుటుంబ సభ్యులు శనివారం ఈమేరకు రూ.60వేలు విరాళం అందించారు.

## లక్ష్మీ నరసింహస్వామికి విశేష పూజలు



వెదురుకుప్పం, జూన్1: చిన్న మరెడ్డికండ్రిగలోని లక్ష్మీ నరసింహస్వామికి శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామిని తులసి దళాలు, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు గిరి పూజలు జరిపించారు. భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ధర్మకర్త మిట్టపల్లి మంజుల, సుబ్రహ్మణ్యం దంపతులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## సెల్వ వినాయకస్వామి వార్షికోత్సవం

గుడిపాల,జూన్ 1: మండలంలోని రామభద్రాపురం పంచాయతీలోని చుక్కావారిపల్లెలో శనివారం సెల్వ వినాయకస్వామి, పొన్నియమ్మన్ అమ్మవారి 40వ వార్షికోత్సవాన్ని శనివారం గ్రామస్థులు వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో ముగ్గురిపై కేసు

నగరి మే1: నగరిలో సామూహిక అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకటనారాయణ తెలిపారు. పోలీసుల కథనం మేరకు నగరి సమీపంలో 22 సంవత్సరాల యువతిపై ముగ్గురు యువకులు ఈ ఏడాది ఏప్రిల్ 26న అత్యాచారం చేశారు. బాధితురాలు బుద్ధిమాంద్యురాలు కావడంతో సమాచారం వెంటనే బయటకు రాలేదు. తరచూ అనారోగ్యంతో బాధపడుతున్న యువతిని ఆమె వదిన వైద్యశాలకు తీసుకెళ్లగా అత్యాచారానికి గురైనట్లు గుర్తించారు. 31న బాధిత యువతి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతోనిందితులు నేతాజీ, దేవా, ధనుష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ నరసింహమూర్తి తెలిపారు.

## కర్ణాటక మద్యం పట్టివేత



నిందితురాలిని, మద్యాన్ని చూపిస్తున్న సీఐ ఉలసయ్య

చిత్తూరు, జూన్ 1: అక్రమంగా కర్ణాటక మద్యాన్ని నిల్వ వుంచి విక్రయించడానికి ప్రయత్నిస్తున్న ఓ మహిళను రెండో పట్టణ పోలీసులు పట్టుకున్నారు. సీఐ ఉలసయ్య వివరాల మేరకు కౌంటింగ్ నేపథ్యంలో అక్రమ మద్యం రవాణా, విక్రయాలపై పోలీసులు గట్టి నిఘా ఉంచారు. ఈ నేపథ్యంలో నగరంలోని రంగాచారి వీధిలో జ్యోతి అనే మహిళ కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తుందని పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్‌ఐ ప్రసాద్, సిబ్బంది కలిసి దాడులు చేసి జ్యోతిని అదుపులోకి తీసుక్కు నుంచి రూ. 40వేల విలువైన కర్ణాటక మద్యాన్ని సీజ్ చేసి నిందితురాలిని రిమాండ్‌కు తరలించారు.

## వన వేణుగోపాలస్వామికి క్షీరాభిషేకం



వెదురుకుప్పం, జూన్ 1: దేవరగుడిపల్లె-ఆడారెడ్డిపల్లె సమీపంలోని వన వేణుగోపాలస్వామికి శనివారం క్షీరాభిషేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రధాన అర్చకులు కె.కార్తీక్ అయ్యంగార్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అలంకరించారు. ఈ క్రమంలో క్షీరాభిషేకం, అర్చన, ప్రత్యేక పూజాది కార్యక్రమాలు జరిగాయి. పరిసర గ్రామాల భక్తులు అక్కడి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## అంతర్జాతీయ సదస్సుకు పూతలపట్టు యువకుడు



డాక్టర్ ప్రేమకుమార్

పూతలపట్టు, జూన్ 1: పూతలపట్టు దళిత వాడకు చెందిన గోవిందస్వామి, ఎలిజిబెత్‌ల కుమారుడు డాక్టర్ ప్రేమకుమార్ సింగపూర్ వరల్డ్ రిసార్ట్ సెంటోసాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్నారు. ఆయన హైస్పీడ్ సీరియల్ లింక్స్ అండ్ టెస్టింగ్ సర్క్యూట్స్ అనే అంశాలపైన మూడు పరిశోధనా పత్రాలను గతనెల 19 నుంచి 23 వరకు జరిగిన ఇంటర్నేషనల్ సింపోజియం ఆన్ సర్క్యూట్స్ అండ్ సిస్టమ్స్ అనే అంతర్జాతీయ సదస్సులో చర్చించారు. ప్రేమకుమార్ హైదరాబాద్ లోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్స్ విభాగంలో డాక్టరేట్ పొందాడు. గతంలోనూ ఆయన స్కాట్‌ల్యాండ్, అమెరికాలో జరిగిన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువరు ప్రేమ్‌కుమార్‌ను అభినందించారు.

## పేదలకు అన్నదానం



బంగారుపాళ్యం, జూన్ 1: మండలకేంద్రంలోని బీపీఎన్‌కే కాంప్లెక్స్ వద్ద గల అన్నాక్యాంటీన్‌లో శనివారం మండల టీడీపీ ఉపాధ్యక్షుడు కమల్‌నాథ రెడ్డి, మాధవ నాయుడుల జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ గౌడ్, సుదర్శన్ నాయుడు, గిరిబాబు, రమేష్, హరిప్రసాద్, జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# భక్తి ప్రపత్తులతో హనుమత్ జయంతి



కార్వేటినగరంలోని కోదండరామస్వామి ఆలయంలో పూజలు

చిత్తూరు కల్చరల్, జూన్ 1: నగరంలో శనివారం వైష్ణవాలయాల్లో హనుమత్ జయంతి వేడుకలు భక్తిప్రపత్తులతో నిర్వహించారు. కలువగుంట సమీపంలో వాగ్దేవి సరస్వతి ఆశ్రమ పీఠాధిపతి పూజనంద స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. వడ, తమలపాకు మాలలతో అలంకరించా భక్తులకు దర్శనం కల్పించారు. గిరింపేట సత్యసాయి సంస్థాన్‌లో సత్యసాయి సేవాసమితి జిల్లా కమిటి ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహిండారు. పొన్నియమ్మగుడి వీరాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక శ్రీ మహాలక్ష్మి గోదాదేవి, ఆంజనేయ సమేత శ్రీ వెంకటేశ్వరాలయం, గంగనపల్లె, బజారువీధి, గొడుగుమూరు, కొగారెడ్డిపల్లె, దుర్గానగర్ కాలనీ సర్వసిద్ధి, సీబీరోడ్డు వీరాంజనేయ, శ్రీరామ భజనమందిరాల్లో ఘనంగా నిర్వహించారు. ఆలయాల, భజన మందిరాల నిర్వాహకులు భక్తులకు వడపప్పు, పానకంలతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**కార్వేటినగరం:** కార్వేటినగరం బొండువీధిలోని కోదండరామ స్వామి ఆలయంలో శనివారం హనుమంతు జయంతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తుల విశేష సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

**నగరి:** స్థానిక హనుమాన్ గుడిలో హనుమంతుడికి అభిషేకాలు, అర్చనలు చేశారు. భక్తులు మొక్కులను తీర్చుకున్నారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు.

**గుడిపాల:** 197 రామాపురంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ముట్టుకూరు పల్లెలో అంజనేయస్వామికి పూజలుచేసి భజనలతో ఊరేగించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

**వెదురుకుప్పం:** డీఆర్ఎన్‌కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో పంచముఖ ఆంజనేయస్వామికి పాలాభిషేకం, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. చెన్నుగారిపల్లె వద్ద ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. ఆడారెడ్డిపల్లె-దేవరగుడిపల్లె సమీపంలో ఉన్న ఆంజనేయస్వామికి, రెడ్డేపల్లె వద్ద ఆంజనేయస్వామికి, మాకమాంబాపురం వద్ద ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏకవీర ఫౌండేషన్ అధ్యక్షులు ప్రతాప్‌తో సహా ఆంజనేయస్వామి భక్తులు బైక్‌లు, ఇతరత్ర వాహనాల్లో మాకమాంబాపురం ఆంజనేయస్వామి వద్దకు పచ్చికాపల్లం మీదుగా వెళ్లా కూడలిలో టపాకాయలను పేల్చారు. ఈ క్రమంలో పోలీసులు చేరుకుని ఎన్నికల నిబంధనలున్నాయని వారించారు.



అన్నదానం చేస్తున్న భక్తులు



సత్యసాయి సంస్థాన్‌లో హనుమంతునికి హారతినిస్తున్న భక్తులు

# ఏజెంట్ల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ ఓపెన్

● జేసీ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్, జూన్ 1: కౌంటింగ్ రోజు ఆర్వో, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్‌రూమ్ తెరుస్తామని జేసీ శ్రీనివాసులు తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో కౌంటింగ్ సిబ్బందికి ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి బ్యాలెట్ పెట్టెలు తెచ్చేటప్పుడు, తర్వాత మరో గదిలో భద్రపరిచేటప్పుడు తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేసి సంతకాలు తీసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ స్కానింగ్ -13సీ, 13బీని ఏఆర్వో, కౌంటింగ్ సూపర్‌వైజర్లు జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. సందేహాలొస్తే ఆర్వో దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు 14 టేబుల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆదివారంలోగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రంలో కంప్యూటర్లు, నెట్ కనెక్షన్లు, స్టేషనరీ సిద్ధంగా ఉంచాలన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఆర్వోలు, ఏఆర్వోలు, సూపర్‌వైజర్లు, అసిస్టెంట్ సూపర్‌వైజర్లు, అధికారులు, ఇతర కౌంటింగ్ సిబ్బంది ఎస్వీసెట్ కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. చిత్తూరు, నగరి, పుంగనూరు నియోజకవర్గాల ఆర్వోలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న జేసీ శ్రీనివాసులు

# ఎన్డీఏ అధికారంలోకి రావాలని నాయకుల పూజలు



పూజలు చేస్తున్న జనసేన నాయకులు

కార్వేటినగరం, జూన్ 1: రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుతూ కార్వేటినగరం బంగారమ్మ ఆలయంలో పూజలు నిర్వహించినట్లు జీడీ నెల్లూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొన్నా యుగంధర్ విలేకరులకు తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందన్నారు. ఈ పూజల్లో జనసేన టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

**వెదురుకుప్పం:** టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం కావాలని టీడీపీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేసనూరు మునిచంద్రారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి కోనేరు చెంగల్రాయరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో వెదురుకుప్పం మండలం చెన్నుగారిపల్లె వద్ద ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించారు.



పూజలు చేస్తున్న టీడీపీ నాయకులు

## నిబంధనలు అతిక్రమిస్తే కళాశాలలపై చర్యలు



డీఐఈవో సయ్యద్ మౌలాకు వినతి పత్రం ఇస్తున్న బాధిత తల్లిదండ్రులు

చిత్తూరు (సెంట్రల్), జూన్ 1: ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో నిబంధనలు అతిక్రమించిన ప్రైవేటు కళాశాలలపై చర్యలు తప్పవని డిస్ట్రిక్ట్ ఇంటర్మీయట్ ఎడ్యుకేషన్ అధికారి సయ్యద్ మౌలా హెచ్చరించారు. శనివారం ఆయన తన ఛాంబర్‌లో మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉచితంగా అడ్మిషన్లు పొందవచ్చునన్నారు. అడ్మిషన్ల విషయమై నగరంలోని పలు కళాశాలలపై ఫిర్యాధులు వస్తున్నాయని చెప్పారు. పలువురు తల్లిదండ్రులు స్థానికంగా ఓ ప్రయివేట్ కళాశాలపై లిఖిత పూర్వక ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కళాశాల పేరుతో ఇతర కళాశాలల్లో విద్యార్థులకు అడ్మిషన్లు చేస్తుస్తున్నారని బాధితులు ఆరోపించినట్లు చెప్పారు. ఇలా కళాశాలలపై ఫిర్యాదులు రావడం బాధాకరమన్నారు. విద్యను వ్యాపారంగా కాకుండా సేవా దృక్పథముతో విద్యార్థులకు నైపుణ్యమైన విద్యను అందించాలని సూచించారు. కళాశాలలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన పూర్తి విచారణ చేపట్టి, రాష్ట్రస్థాయి ఇంటర్మీడియట్ కమిషనర్ కార్యాలయ అధికారులకు నివేదికను పంపనున్నట్లు ఆయన తెలిపారు.

## వైభవంగా పొన్నియమ్మ ఉత్సవం



గంగాధర నెల్లూరు, జూన్1: కలిజవేడు పంచాయితీ బొమ్మవారి పల్లెలో శుక్రవారం రాత్రి పొన్నియంమ్మ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పుష్పపల్లకిలో అధిష్టింపజేసి పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా ఇంటింటా భక్తులు కర్పూర హారతులిచ్చి టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పనిచేయని డివైజర్లతో పింఛన్లకు కుస్తీ

గుడిపాల, జూన్ 1: మండలంలోని పలు గ్రామాల్లో పెన్షన్‌ను పంపిణీ చేయడానికి డివైజర్లు సరిగ్గా పనిచేయలేదు. దీంతో సచివాలయ సిబ్బందితో పాటు వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రామభద్రాపురంలో డివైజర్లు పనిచేయకపోవడంతో ఐరీష్ ద్వారా ప్రయత్నించినా గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా మండలంలో పనిచేసే డివైజ్‌లను ఇవ్వాలని లబ్దిదారులు కోరుతున్నారు.

## దేశ రాజధానికి సోమల మామిడి

సోమల, జూన్ 1: సోమలలో మామిడి మండీలు కాయల కొనుగోలుకు శ్రీకారం చుట్టడంతో రైతులు తమ మామిడిని మండీలకు తరలిస్తున్నారు. వ్యాపారస్తులు రైతుల నుంచి కొనుగోలు చేసిన కాయలను న్యూఢిల్లీ, మహారాష్ట్ర వంటి దూరప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇందుకోసం లారీలు ఆప్రాంతం నుంచి సోమలకు చేరుకున్నాయి. శనివారం సోమల మార్కెట్‌లో ఖాదర్ రకం కిలో 52, పుల్లూర కిలో రూ.36, బేనిషారకం రూ.50, తోతాపురి కిలో రూ.30 పలికింది. నాణ్యత బట్టి ధరలు నిర్ణయం చేస్తున్నారు. సోమల మండలంలో విస్తారంగా మామిడి తోటలు ఉండడంతో వ్యాపారస్తులు కొనుగోలుకు శ్రీకారం చుడుతున్నారు. అలాగే పెద్దఉప్పరపల్లెలో మామిడి మండీలు ఏర్పాట్లు చేసుకున్నారు. ప్రస్తుత ధరలు ఆశాజనకంగానే ఉన్నట్లు రైతులు చెబుతున్నారు.





ఉదయం 11 గంటలకు ఎండకు నిర్మానుష్యంగా మారిన చిత్తూరు దర్గాసర్కిల్, సాయంత్రం వర్షంతో వాతావరణం మారిందిలా..

# పగలు భగభగలు-సాయంత్రం వాన ఊరట

చిత్తూరు కల్చరల్, జూన్ 1: ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండవేడిమితో బెంబేలెత్తిపోయిన కొన్ని ప్రాంతాల ప్రజలు సాయంత్రం, రాత్రి కురిసిన వర్షానికి కొంత ఉపశమనం పొందారు. ఓ పక్క తీవ్రమైన ఎండ... మరో పక్క ఓ మోస్తరు వర్షం కురవడంతో ఊపిరిపీల్చుకున్నారు. గత వారం రోజులుగా వడగాల్పులతో చిత్తూరు నగర ప్రజలు రోడ్లపైకి రాలేకపోయారు. ఉదయం 11 గంటలకే ప్రధాన రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారిపోతున్నాయి. శనివారం కూడా ఉదయం తీవ్రమైన ఎండ కాసింది. సాయంత్రం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు ఓ మోస్తరు వర్షం కురవడంతో ప్రధాన వీధులన్నీ వర్షపు నీటితో పొంగిపొర్లాయి. చిత్తూరు-పెనుమూరు ప్రధాన రహదారిలో జెట్టిగుండ్లపల్లి వద్ద ఓచింతచెట్టు కూలిపోయింది.



చిత్తూరు-పెనుమూరు ప్రధాన రహదారిలో జెట్టిగుండ్లపల్లి వద్ద కూలిన చింతచెట్టు